మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 6.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 222 ‖ వెల (Price) రూ.6.50 | నవమి


గురువారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-14. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 10-53 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 9-29 వరకు. వర్జ్యం: ఉదయం 8-01 నుంచి ఉదయం 9-32 వరకు. రాహుకాలం: పగలు 1-55 నుంచి పగలు 3-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-35 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి పగలు 3-55 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-11 నుంచి సాయంత్రం 6-43 వరకు. ధనిష్ఠ కార్తె ఉదయం 7-48 గంటలకు.

## ఆగాఖాన్ ఇకలేరు



- 88వ ఏట కన్నుమూసిన ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక వేత్త
- ఫౌండేషన్ ద్వారా 30కి పైగా దేశాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు
- పద్మవిభూషణ్‌తో గౌరవించిన కేంద్రం

› 12



పలుచోట్ల సీఎం, ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం.. అన్ని వర్గాల ఆగ్రహంతో రాష్ట్రంలో వేడెక్కిన వాతావరణం


# దళితులు కుతకుత

- కులగణన నివేదికపై సర్వత్రా తీవ్ర వ్యతిరేకత
- జనాభా తగ్గింపుపై రగులుతున్న బహుజనులు
- దురుద్దేశపూర్వకంగానే చేశారని మండిపాటు
- కాంగ్రెస్ తీరని ద్రోహం తలపెట్టిందని నిప్పులు
- పోరాటానికి నడుం బిగిస్తున్న కుల సంఘాలు
- ఎస్సీ వర్గీకరణ తీరుపై దండెత్తుతున్న దళితులు
- అన్యాయం జరిగిందంటూ ఇరువర్గాల ఆగ్రహం
- న్యాయమైన వాటా దక్కలేదంటున్న మాదిగలు
- ఎస్సీలను 3 గ్రూపులు ఎందుకు చేశారని ప్రశ్న
- కోటా కుదింపుపై కన్నెర్రజేస్తున్న మాలలు

# బడుగులు సలసల



# కాంగ్రెస్ గడబిడ



## సంకుల సమరంలో చిక్కుకున్న రేవంత్ సర్కార్

### ఎవరినీ సంతృప్తి పరచని కులగణన, వర్గీకరణ

### అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం.. ముఖ్యులకు ఢిల్లీ పిలుపు

- సర్కారుపై హైకమాండ్‌కు ఫిర్యాదుల వెల్లువ
- కులాలవారీగా చీలిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- వర్గీకరణపై రగులుతున్న దళిత వర్గం నేతలు
- ఇప్పటికే హస్తినకు చేరుకున్న వివేక్ బృందం
- వర్గీకరణపై మరో కమిటీ వేయాలని డిమాండ్
- నేడు ఢిల్లీకి రేవంత్, భట్టి, మహేశ్‌కుమార్‌గౌడ్
- అసంతృప్త ఎమ్మెల్యేలతో మున్షీ భేటీలో మార్పు
- ఉదయం 11 గంటలకు సీఎల్పీ సమావేశం
- ఒక్కసారిగా హీటెక్కిన కాంగ్రెస్ రాజకీయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి5 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో కులాల చిచ్చు రగులుకుంటున్నది. కాంగ్రెస్ సం'కుల' సమస్యలో చిక్కుకున్నది. కులగణన పేరిట తమను మోసగించారని బీసీలు, వర్గీకరణ పేరిట వంచించారని దళిత బహుజనులు ఆగ్రహం వ్యక్తంచేస్తుండటంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎవరికీ జవాబు చెప్పుకోలేని, ఎవరినీ సంతృప్తి పరచలేని అయోమస్థితిలో కూరుకుపోయింది. వెరసి రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు నిర్వాకం హైకమాండ్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తున్నది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని తక్షణం ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్ఠానం ఆదేశించింది. దీంతో నలుగురు ముఖ్యులు గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. వీరే కాకుండా మరికొందరు నేతలు కూడా ఢిల్లీ వెళ్లనున్నట్టు సమాచారం. పలువురు అసంతృప్త ఎమ్మెల్యేలు ముఠా కట్టి సమావేశాలు నిర్వహిస్తున్న తీరుపై అధిష్ఠానం ఆందోళన చెందుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటుతో ఏమాత్రం › 13వ పేజీలో

## డిప్యూటీ సీఎం బీసీలకు ఇవ్వాలి

### మరో మూడు మంత్రి పదవులూ ఇవ్వాల్సిందే

- బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల డిమాండ్
- రాహుల్‌గాంధీని కలిసేందుకు యత్నం
- 'అసమ్మతి' అగ్రవర్ణ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోవడంపై బీసీల గుర్రు

హైదరాబాద్, ఫిబ్రవరి 5(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టినట్టు తెలిసింది. రాష్ట్రంలో బీసీల లెక్కలు తేలిన నేపథ్యంలో జనాభాకు తగ్గట్టుగా తమకు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు మరో మూడు మంత్రి పదవులు ఇవ్వాలని బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. ఇదే డిమాండ్‌తో పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కలవాలని, పార్టీ నేతలపై ఒత్తిడి తేవాలని బీసీ ప్రజాప్రతినిధులు నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు కులగణన సర్వే నివేదికతో ఢిల్లీకి › 13వ పేజీలో

## మాలలకు కొమ్ము కాస్తున్న సర్కార్




- ఎస్సీలను 3 గ్రూపులుగాఎలా నిర్ణయించారు?
- ఖర్గే, కొప్పుల రాజు, భట్టి, వివేక్ లాబీకి లొంగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 4
- మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య మండిపాటు

### కాంగ్రెస్ మాదిగల వ్యతిరేకి

- సుప్రీంకోర్టు తీర్పే కాంగ్రెస్ మెడలు వంచింది
- పదేండ్లలో యూపీఏ సర్కార్ ఎందుకు రాజ్యాంగ సవరణ చేయలేదు?: ఎర్రోళ్ల › 4

### ఎస్సీ ఉపకులాల్లో చిచ్చుపెట్టే కుట్ర

- ఎదిగిన కులాలకే రేవంత్ సర్కారు చర్యలతో న్యాయం జరిగింది : గువ్వల బాలరాజు › 4

## బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు




- అసమగ్ర కులగణనతో అన్యాయం.. కామారెడ్డి డిక్లరేషన్ బుట్టదాఖలే! › 2
- తెలంగాణ ప్రజలకు రాహుల్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- బీసీలకు 42% కోటా ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని తేలింది
- బీసీ జనాభా తగ్గి.. అగ్రవర్ణాల జనాభా ఎలా పెరుగుతుంది?
- రాహుల్‌కు లేఖలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం
- చట్టసభల సాక్షిగా బీసీలకు మోసం.. ఫిబ్రవరి 4 బీసీలందరికీ దుర్దినం
- కావాలనే బీసీ జనాభా తగ్గించిండ్రు.. సభల్లో మాగొంతు నొక్కిండ్రు › 3
- ఓ సామాజికవర్గం జనాభా పెంచి చూపిండ్రు: మధుసూదనాచారి

### బీసీలకు అండగా బీఆర్‌ఎస్

- సర్కార్ కులగణన కుట్రపై గళ మెత్తిన పార్టీ › 2
- కామారెడ్డి డిక్లరేషన్ బుట్టదాఖలుపై కన్నెర్ర
- కాంగ్రెస్ తప్పుదిద్దుకోపోతే ఉద్యమమేనని హెచ్చరిక

## కులగణన అసమగ్రం

### లెక్కలపై బీసీ కమిషన్ తీవ్ర అభ్యంతరం



- హైదరాబాద్‌లో అసంపూర్తిగా సర్వే
- అర్బన్ ఏరియాల్లో సైతం ఇదే పరిస్థితి
- దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌తోపాటు పట్టణ ప్రాంతాల్లో కులగణన సర్వే సమగ్రంగా జరగలేదని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వెల్లడించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని › 2వ పేజీలో

## వర్గీకరణలో మాదిగలకు అన్యాయం



- అభివృద్ధి చెందిన ఎస్సీ కులాలకే మళ్లీ పట్టం కట్టారు
- మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే
- రిజర్వేషన్లు తగ్గుతాయని సీఎంకు ముందే తెలుసు
- మంత్రి దామోదర రాజనర్సింహను బర్తరఫ్ చేయాలి
- మాదిగల ప్రయోజనాలు దెబ్బ సేందుకు వివేక్ కుట్ర
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మందకృష్ణ మాదిగ ఆగ్రహం › 4

## ఢిల్లీ పోరు హోరాహోరీ!

- బీజేపీ, ఆప్ మధ్య గట్టి పోటీ › 12
- అంచనా వేసిన ఎగ్జిట్‌పోల్స్
- కాంగ్రెస్‌కు మరోసారి సున్నానే
- ఈ నెల 8న ఫలితాల ప్రకటన

## హెచ్-1బీ ఆటో రెన్యువల్ రద్దు!

- బైడెన్ నిర్ణయంపై ట్రంప్ యూటర్న్? › 12
- ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్ల ప్రతిపాదనలు
- రద్దయితే భారతీయులపై భారీ ఎఫెక్ట్

## టెట్ ఫలితాలు విడుదల

పేపర్-1లో 59%, పేపర్-2లో 31.21% మంది క్వాలిఫై › 5

## రైతులు తగ్గారు.. భూమి పెరిగింది!

### రైతుభరోసా గణాంకాల్లో గందరగోళం



- గతంతో పోలిస్తే తగ్గిన లక్ష మంది రైతులు
- విస్తీర్ణం 5.92 లక్షల ఎకరాలు పెరుగుదల
- ఇదెలా అంటున్న నిపుణులు
- పెట్టుబడి సాయం లెక్కలపై అనుమానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి5 (నమస్తే తెలంగాణ): రైతు భరోసా పంపిణీలో ప్రభుత్వం చెప్తున్న లెక్కలు గందరగోళంగా ఉన్నాయి. ఎకరం భూమిని పరిమితిగా తీసుకున్నప్పుడు రైతుల సంఖ్య తగ్గితే ఆ మేరకు భూమి విస్తీర్ణంలో మార్పు ఉండకూడదు. రైతుల సంఖ్య పెరిగితే భూమి విస్తీర్ణం కూడా పెరగాలి. కానీ ప్రభుత్వం చెప్తున్న లెక్కల్లో రైతుల సంఖ్య తగ్గితే.. భూమి విస్తీర్ణం పెరిగింది. మరి పెరిగిన భూమి ఎవరి పేరున ఉంది.. ఏ విధంగా పెరిగిందనేది అంతుచిక్కని ప్రశ్న. ఇక 2023 వానకాలం లెక్కలతో పోల్చితే ఈ యాసంగి రైతుభరోసా లెక్కల్లో భారీ తేడాలున్నాయి. ప్రభుత్వం బుధవారం ఎకరం వరకు రైతులకు రైతుభరోసా వారి ఖాతాల్లో జమ చేసినట్టు ప్రకటన విడుదల చేసింది. గత నెల 27న జరిగిన పంపిణీతో కలిపి ఎకరం వరకు ఉన్న రైతులు 21,45,330 మందికి రూ.1126.54 కోట్లు › 13వ పేజీలో

### ఇప్పటికే రాలిన మట్టిపూలు 418




## ఇద్దరు మిర్చి రైతుల ఆత్మహత్య

- దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక మనస్తాపం..
- మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో విషాదం › 13



ప్యారానగర్ అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డు వద్దని ఆందోళన చేస్తున్నవారిని అడ్డుకుంటున్న పోలీసు బలగాలు


## రెండు ఊర్ల నెత్తిన డంపింగ్‌యార్డు



డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా నల్లవల్లి, ప్యారానగర్ గ్రామల ప్రజలకు మద్దతుగా ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

- ఏర్పాటును అడ్డుకున్న నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల ప్రజలు
- రాత్రికి రాత్రే డంపింగ్‌యార్డుకు రోడ్డు వేసిన జీహెచ్‌ఎంసీ
- నిరసనగా ఎన్‌హెచ్‌పై బైఠాయించిన స్థానికులు, రైతులు
- పోలీస్ పహారాలో పలు గ్రామాలు.. భయం గుప్పిట్లో ప్రజలు
- స్థానికులకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే సునీతారెడ్డి
- సునీతతోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు

గుమ్మడిదల, ఫిబ్రవరి 5: స్థానికుల ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలతో మంగళవారం అర్ధరాత్రి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అట్టుడికింది. రేవంత్ ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని నిరసిస్తూ నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల ప్రజలు కదం తొక్కారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధి ప్యారానగర్ గ్రామ శివారులోని అటవీప్రాంతంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై స్థానికులు కన్నెర్రజేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న వందలాది ప్రజలు, ప్రజాప్రతినిధులను సినీఫక్కీలో పోలీసులు అరెస్టు చేసి సంగారెడ్డి జిల్లాలోని చిద్రుప్ప పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు డంపింగ్‌యార్డును అడ్డుకోవడం, అంతే › 7వ పేజీలో



## గృహ విద్యుత్తు వినియోగదారులకు షాక్!

- అనుమతులున్న ఇండ్లకే డొమెస్టిక్ క్యాటగిరీలో చోటు
- పర్మిషన్లు లేని ఇండ్ల కనెక్షన్లన్నీ టెంపరరీ క్యాటగిరీలోకి
- టీజీఎస్పీడీసీఎల్ నిర్ణయంతో భారీగా పెరగనున్న బిల్లులు
- ఏకంగా రెండు మూడు రెట్లు పెరిగే అవకాశం
- 'గ్రేటర్'లో 10 లక్షల మంది వినియోగదారులపై భారం



హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని గృహ విద్యుత్తు వినియోగదారులకు ప్రభుత్వం షాక్ ఇవ్వబోతున్నది. అన్ని అనుమతులున్న ఇండ్లను మాత్రమే డొమెస్టిక్ క్యాటగిరీలో కొనసాగించాలని, అనుమతుల్లేని ఇండ్లను టెంపరరీ క్యాటగిరీలో చేర్చడం ద్వారా నిబంధనల పేరుతో ఇబ్బడిముబ్బడిగా బిల్లులు వసూలు చేయాలని టీజీఎస్పీడీసీఎల్ నిర్ణయించింది. ఇది అమల్లోకి వస్తే గ్రేటర్ › 4వ పేజీలో